# దైవ సమానుల ఆత్మశక్తి

1933వ సంవత్సరంలో 13వ దలైలామా "తుపెన్ గ్యాటిసా" మరణించారు. అయితే ఆయన మరణాన్ని పెద్ద విషయంగా భావించని టిబిటయన్లు తమ 14వ దలైలామా ఎక్కడో జన్మించి ఉంటాడని, అతనిని ఏ విధంగా గుర్తించాలని ఆలోచించసాగారు.

13వ దలైలామా యొక్క మృతదేహాన్ని దక్షిణాముఖంగా కుర్చీలో కూర్చొబెట్టారు. కొన్నిరోజుల తరువాత ఆ మృతదేహం తూర్పుముఖంగా తిరిగి ఉండటం గమనించి, దీనిలో ఏదో అంతర్గతంగా ఆదేశం ఉందని భావించి, ఆ ఊరికి తూర్పుముఖంగా 14వ దలైలామా కోసం అన్వేషించడం ప్రారంభించారు.

వారికి "తాక్స్టర్" అనే గ్రామంలో తాము అన్వేషిస్తున్న వ్యక్తి తారసపడ్డాడు. అతనికి వారు అనేక రహస్య పరీక్షలు నిర్వహించి సంతృప్తి చెందారు. అతడు వారు అడిగిన అనేక కఠినమైన ధార్మిక సంబంధమైన ప్రశ్నలకు సమాధానం చెప్పి, వారు చూపించిన త్రిదండాన్ని తరతరాలుగా ఆచారంలో ఉన్న దలైలామాల దండం గుర్తించాడు.

1940వ సంవత్సరం జనవరి 14వ తేదీన ఆవ్యక్తి అత్యంత విశిష్ఠమైన 14వ దలైలామాగా అభిషిక్తుడయ్యాడు. అయితే అప్పటికి అతని వయస్సు కేవలం రెండు సంవత్సరాలు.

**– డాక్టరు పి. అరవింద్ కుమార్**

Click here to get your free novaPDF Lite registration key